# జిల్లాలో సిటీ పోలీసు యాక్ట్ అమలు

**సిపి విజయ్‌కుమార్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 10 నుంచి 25 వరకు సిటీ పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని సీపీ ఎస్.ఎం.విజయ్‌కుమార్ బుధవారం తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహిస్తే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. బందల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు,కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించా ల న్నారు.అలాగే కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు ఉన్నాయన్నారు. నిబంధనలను ఉల్లంఘించి డిజె వినియోగిస్తే చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో పొన్నం దిష్టిబొమ్మ దహనం

**గజ్వేల్, అక్టోబరు 8 (ప్రభాతవార్త):** మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఉబ్బని ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగె మహేష్‌లు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి రాగానే దొర తనం రోజురోజుకు పెరుగుతుందని, అదే అహంకారంతో మాదిగలను దూషించే స్థాయికి రావడం సిగ్గుచేటన్నారు. పొన్నం మాట్లాడిన మాటలు సమాజం మొత్తం చూసిందని, ఆ మాటలకు పాశ్చాత్తా పం వ్యక్తం చేయకపోగా నేను అలా మాట్లాడలేదని మభ్యపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన వైఖరి అన్నారు. వెంటనే మంత్రి అడ్లూరు లక్ష్మణ్‌కుమార్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నాయకులు గడ్డం వెంకటేష్, పలు మండలాల అధ్యక్షులు మహేష్, మొండి రమేష్, చిన్నరాజుగారి కిషన్, కొమ్ము వినోద్, ముంద్రాతి కృష్ణ, బొంది స్వామి, గడ్డం సురేందర్, బాబు, శివ తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డిఓ దేవుజ సిఐ శివలింగం

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

**ఎంపిడివో మహేందర్‌రెడ్డి**

**జహీరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేదీ నుంచి మండలంలోని 13 ఎంపిటిసి స్థానాలకు, ఒక జడ్పీటిసి స్థానానికి పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్‌లను స్వీకరించన్నట్లు ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. పోటీ చేసే అభ్యర్థులకు అవసరమైన సమా చారాన్ని మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి తెలుసుకోవచ్చ న్నారు. మొదటి విడత ఎన్నికలో భాగంగా 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్‌లను దాఖలు చేయవచ్చున్నారు.అందిన నామినేషన్‌లను 12వ తేదీన సాయంత్రం 5 గంటల వరకు పరిశీలిస్తామన్నారు. 12న సాయం త్రం 5 గంటల తర్వాత చెల్లుబాటు అయిన నామినేషన్ వివరాలను ప్రకటిస్తామన్నారు. తిరస్కరించిన నామినేషన్‌లకు అప్పీలుకు 13వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అవకాశం ఉంటుందన్నారు. 14వ తేదీ అప్పీళ్లను పరిష్కరణకు చివరి తేదీ అని చెప్పారు. నామినేషన్‌ల ఉప సంహరణ 15న మధ్యాహ్నం 3 గంటల వరకు చేసుకోవచ్చున్నారు. 15న పోటీలో బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాను మధ్యాహ్నం 3 గంటల తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. 23న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓలింగ్ ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు నవంబరు 11న ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం అవుతుందని ఎంపిడిఓ వివరించారు.

**ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్‌డిఓ...**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను పరష్కరించుకుని మండల పరి షత్ కార్యాలయాన్ని బుధవారం ఆర్‌డిఓ దేవజ, పట్టణ సిఐ శివలింగంలు పరిశీలించారు. కార్యాలయంలో నామినేషన్‌లు స్వీకరించే గదులను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా అధికారులు ఎవరికి వారు చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓ ఆదేశించారు. కార్యక్రమం లో ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి, తహసీల్దార్‌పి దశరథ్ ఉన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం చేశాం

**మొదటి విడతలో 15జడ్పీటిసి, 125 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు**

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఈనెల 9న నోటిఫికేషన్ రానుండడంతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె.హైమావతి నేతృత్వం లో నామినేషన్ల స్వీకరణకు తగు ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లాలో మొదటి విడతలో 15 జడ్పిటిసిలు, 125 ఎంపిటిసి స్థానాల నోటిఫికేషన్‌కు సిద్ధం గా ఉన్నామని కలెక్టర్ హైమావతి తెలిపారు. నేడు నోటిఫికేషన్ జారీ చేయగానే నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, డిఆర్‌డిఏ పిడి జయదేవ్ ఆర్య, జడ్పి సీఈఓ రమేష్, డిపివో దేవకీదేవి పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**-అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్**



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**మనూర్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రానున్న స్థానిక సంస్థల ఎన్నిక లను పురష్కరించుకుని నామినేషన్‌ల ప్రక్రియా పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మనూర్‌లోని మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలించారు. మొదటి విడత జడ్పీటిసి, ఎంపిటిసిల ఎన్నికలకు నామినేషన్‌ల ప్రక్రీయ ప్రారం భం కానున్నందున అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచిం చారు. మండల ఎన్నికల అధికారులు ఉన్నతాధికారులకు అందుబాటు లో ఉండాలన్నారు. ఎన్నికలను పురష్కరించుకుని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఏఓ మహేష్ చౌహాన్, ఎంపిఓ హైమద్ హుస్సేన్, సిబ్బంది యాదగిరి,తుకారాంలు ఉన్నారు.

## ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

**నాగల్‌గిద్ద, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రానున్న స్థానిక సంస్థల ఎన్ని కలు సజావుగా ముగిసేలా ప్రతి అధికారి తన వంతు కృషి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొ న్నారు. బుధవారం నాగల్‌గిద్దలోని మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలించి నామినేషన్లు స్వీకరించే గదులను చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధికారులకు, ఎన్నికల అధికారులు సూచనలు చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవకతవకలు జరుగకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడి మహేశ్వరరావు, తహసీల్దారన శివకృష్ణ తదితరులు ఉన్నారు.



మండలపరిషత్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న చంద్రశేఖర్

# ప్రజల రక్షణ, శాంతిభద్రతలకు పెద్దపీట

**అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం..పోలీసుస్టేషన్లలో దళారులుగా వ్యవహరిస్తే భరతం పడతా..నూతన సీపీ ఎస్.ఎం. విజయ్‌కుమార్**




మాట్లాడుతున్న సిపి విజయ్‌కుమార్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని.. ప్రజలు పోలీసులకు సహకరిస్తే శాంతి భద్రతలు సవ్యంగా ఉంటాయని సీపీ ఎస్.ఎం.విజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల రక్షణకు, శాంతిభద్రతలకు పెద్ద పీట వేస్తూ అసాంఘీక కార్యక్రమాలను ఉక్కుపాదం తో అణిచివేస్తామన్నారు. గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లా తీర్చిదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరించా లన్నారు. జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్‌లో దళా రులు ఎక్కువయ్యారని అలాంటివారు వెంటనే దళారి పనిని మానుకోని ఇతర పనిచూసుకోవాలని లేదంటే భరతం పడతానని హెచ్చరించారు. జిల్లాలో క్రైమ్ అగ్నిస్ట్ ఉమెన్ కేసులు ఎక్కువగా జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, మహిళా పోలీసు స్టేషన్, స్నేహిత సపోర్ట్ సెంటర్, భరోసా సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి తదుపరి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఫోక్సో, అత్యాచారం కేసులలో భరోసా సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగి ప్రజలకు ఇబ్బందులు కలిగించే అంశాలతో పాటు పేకాటపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

**ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్ని కల కమిషన్ నియామవళిని ప్రతిఒక్కరూ పాటించా లన్నారు. క్రిటికల్ సెన్సిటివ్ గ్రామాలను పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని రాజకీయపార్టీలు, ప్రజలు, యువకులు సహకరించా లని కోరారు. జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి స్థానిక సంస్థలు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరి గిందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి 5 చెక్‌పోస్టులు, 26 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు లేదా డబ్బులు, మద్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్‌రూం 8712667100 కాల్ చేయా లన్నారు. కేడీలు, డీసీలు, రౌడీలు తమ ప్రవర్తనను మార్చుకోవాలని సివిల్ కేసులలో ఎవరూ తలదూర్చ వద్దన్నారు. పోస్టుమార్టం సమయంలో ఎవరైనా డబ్బులు అడిగితే సమాచారం అందించాలన్నారు. ఇసుక, మట్టి అక్రమ రవాణాను పూర్తిగా అరికడతా మన్నారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు. సమావేశంలో ఏసిపిలు రవీందర్‌రెడ్డి సదా నందం, నరసింహులు,ఎస్‌బి సిఐ కిరణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## విద్యార్థులు లక్ష్యసాధనకు కృషిచేయాలి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబరు 8 ప్రభాతవార్త :** సంగారెడ్డి పట్టణం లోని ఐటిఐ సమీపంలో ఉన్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏటీసీ సెంటర్లో కొనసాగుతున్న బోధన విధానం, విద్యార్థులకు అందిస్తున్న సాంకేతిక శిక్షణను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. నేటి కాలంలో సాంకేతిక నైపుణ్యం కలిగినవారి కే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.ఏటీసీ లో అమలవుతున్న కోర్సులు, అధునాతన మిషనరీలు, అభివృద్ధి పనులపై వివరాలను సంబంధిత అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ ద్వారా అందిస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్శనలో ఏటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్మేసిన పొగమంచు

**చిన్నశంకరంపేట, అక్టోబరు 8,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలాన్ని దట్టమైన పొగ మంచు ఆవరించింది. వేకువ జామున పొగ మంచు కురవడం తో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముందు వెళ్తున్న వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బందిపడ్డారు. దీంతో వాహనదా రులు లైట్లు వేసుకొని ముందుకు సాగారు.



అంబాజీపేటలో పొగమంచు



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు

## వివోఏలకు కనీస వేతనాలు అమలుచేయాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు**

**జోగిపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించి వారికి కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. బుధవారంనాడు జోగిపేట ఐకెపి వివోఏల జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఐకెపి వివోఏలకు ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరించటంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కార్మికహక్కులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. వివోఏలకు కనీస వేతనం 26వేలు ఇచ్చేంతవరకు కదం తొక్కుతామని హెచ్చరించారు. పనిభారం తగ్గించాలని, పదిలక్షల ఇన్సూరెన్సు కల్పించాలని, గ్రేడింగ్ లేకుండా పారితోషికాలు చెల్లించాలని కోరారు. అంతకు ముందు సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు డి.విద్యాసాగర్, వివోఏ సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్, అందోలు మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లయ్య, ఆంజనేయులు, సభ్యులు అశోక్, గోపాల్, పాహిమ్, లాయక్, లక్ష్మి, కవిత, సునిత, విజయ, వాసవి, పాల్గొన్నారు.

## మందుబాబుల అడ్డా మహిళా సమాఖ్య భవనం

**చిన్నశంకరంపేట, అక్టోబరు 8,ప్రభాతవార్త:** మందు బాబులకు త్రాగడానికి సరైన స్థలం లేకపోవడంతో ప్రభుత్వ భవనాలను దర్జాగా వినియోగించుకుంటు న్నారు. మండల పరిధిలోని కామారం గ్రామంలోని మహిళా సమాఖ్య భనవంలో మందు సేవించి సీసాలను వదిలేసి వెళ్లారు. ఉదయం కార్యాలయం శుభ్రం చేయడానికి పారిశుద్య కార్మికులు తలుపులు తెరచి చూడగా మద్యం సీసాలు దర్శనమిచ్చాయి. గదికి తాళం లేకపోవడం వల్లే మందు బాబులు దర్జాగా మందు సేవిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి శిక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



కామారంలోని మహిళా సమాఖ్య భవనంలో మద్యం సీసాలను తీసివేస్తున్న పంచాయతీ సిబ్బంది

# ఎన్నికల సిబ్బంది సమయ పాలన పాటించాలి

**సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది సమయ పాలన పాటించడం కీలకమని సంగారెడ్డి జిల్లా అద నపు కలెక్టర్(స్థానిక సంస్థల) చంద్రశేఖర్ అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల ప్రక్రియపై మాస్టర్ ట్రైనర్ కృష్ణ ద్వారా కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారు లను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడారు. జిల్లా లో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు దశల్లో నిర్వహించబడనున్నాయి. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిం చాలన్నారు. నామినేషన్ల ప్రక్రియలో సమయపాలన కీలకమైన అంశం అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై పూర్తిస్థాయి అవగా హన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ లో రిటర్నింగ్ అధికారులు, మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల(నియమావళి) పాటించడం, ఎన్నికల కమి షన్ నియమ నిబంధనలు, పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియకు తగిన ఏర్పాట్లు పరిశీలన, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం, సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ రోజున జరిగే కౌంటింగ్ ప్రక్రియకు సరైన ఏర్పాటు చేయడం తదితర ఏర్పాట్లను ఎన్నికల విధి గా పర్యవేక్షించాలని సూచించారు. శిక్షణ కార్యక్ర మంలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా నామినేషన్ల దాఖలు పరిశీలన ఉపసంహరణ బ్యాలెట్ పేపర్ తయారీ తదితర అంశాలతో రిటర్నింగ్ అధికారులకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచా యతీ అధికారి సాయి బాబా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, శిక్షణ నోడల్ అధికారి రామాచారి, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

**అత్యాచారం, పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన**

## వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష

**రూ.1 లక్ష 50 వేల జరిమాన.. సిపి విజయ్‌కుమార్**

**సిద్దిపేట రూరల్, అక్టోబరు 8, ప్రభాతవార్త :**
అత్యాచారం, పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కేసులో నిందితునికి యావజ్జీవ కారా గార శిక్ష రూ.లక్ష 50 వేల జరిమానా విధిస్తూ ఫస్ట్‌క్లాస్ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్‌జడ్జి జయప్రసాద్ తీర్పునిచ్చినట్లు సీపీ ఎస్.ఎం, విజయ్ కుమార్ బుధవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మానభంగం చేసినందుకు యావ జీవ కారాగార శిక్ష లక్ష రూపాయాల జరిమానా పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసినందుకు 7 యేండ్ల కఠిన కారాగార శిక్ష రూ.50 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. వెస్ట్ గోదావరి జిల్లా సీతారాం మండలం సింగవరం గ్రామానికి చెందిన పైడి శాంతరాజు హైదారాబాద్‌లోని పద్మనగర్ చింతల్‌లో నివాసముంటు న్నారని తెలిపారు. సిద్దిపేట రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన మహిళ ములుగు మండలంలోని ఒక పాఠశాలలో టీచర్‌గా ఉద్యోగం చేస్తుండగా పైడి శాంతరాజు 2014లో తన పిల్లలను ఆ స్కూల్‌లో చేర్పించినట్లు తెలిపారు. పిల్లల బాగోగులు తెలుసుకోవ దానికి ఫిర్యాద ఫోన్ నంబర్ తీసుకొన అప్పుడప్పుడు మాట్లాడుతూ ఉండేవాడని తెలిపారు. ఈ క్రమంలో పెళ్లి చేసుకుంటానని నమ్మించి 2014 డిసెంబర్ నెలలో తన నివాసం ఉంటున్న అల్వాల్‌కు రమ్మని చెప్పగా ఫిర్యాదురాలు వెళ్లినట్లు తెలిపారు. బాధితురాలు నిమ్మ ఇంటికి వెళ్లగా ఇంట్లోకి తీసుకొని వెళ్లి బలవంతంగా మానభంగం చేసి శారీరకం గా వాడుకుని నిమ్మించి మోసం చేశారని తెలిపారు. 2019 మేలో పోలీసు స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేయగా అప్పటి పోలీసు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి నేరస్తుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఈక్రమంలో ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి జయప్రసాద్ ఇరువురి వాదనలువిన్న అనంతరం నేరస్తునిపై నేరం రుజువు కావడంతో కఠిన కారాగార శిక్ష విధించడంతో బాధితురాలికి రూ.5 లక్షల ఇవ్వాలని ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు తెలిపారు.కేసు పరిశోధన చేసిన పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్,కోర్టు విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని సీపీ అభినందించారు. త్వరలో సన్మానించి నగదు పురస్కారం అందజేస్తామన్నారు.

**మద్యం తాగిన వాహనాలు నడిపిన...**

## 34 మందికి రూ.50వేల జరిమానా

**ఒకరికి ఒక రోజు జైలుశిక్ష**

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 8 (ప్రభాతవార్త):** మద్యం తాగి వాహనాలు నడిపిన 34 మందికి రూ.50వేల జరిమానా విధించడంతో పాటు ఒకరికి ఒక రోజు జైలుశిక్ష విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని పలు ప్రాంతాలలో గత కొన్ని రోజుల క్రితం వాహనాలు తనిఖీ చేయగా 34 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా వారిని బుధవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి జరిమానా విధించడం జరిగిందన్నారు. భువనగిరి జిల్లా వలిగొండకు చెందిన తోట యాదగిరికి ఒక్కరోజు జైలుశిక్ష విధించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మాత్రమే ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## నర్సాపూర్‌లో దారి దోపిడీ

**కారులో ఎక్కించుకొని నగదు, ఫోన్లు ఎత్తుకెళ్లిన దుండగులు**

**నర్సాపూర్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
కారులో ఎక్కించుకొని దారిమధ్యలో గుర్తుతెలియని వ్యక్తులు దోపిడీకి పాల్పడి అమాయకుల నుండి నగదు ఫోన్లు ఎత్తుకెళ్లిన సంఘటన నర్సాపూర్‌లో చోటు చేసుకుంది. ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి కథనం ప్రకారం... నారాయణపేట జిల్లా దామరగిద్ద గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు రేణిపట్ల నరసింహ, అతని మామ బజార్ రామప్పలు కలిసి రోడ్డు వెంబడి గొర్రెలను తోలుకొని వెళ్తున్నారు. ఈ క్రమంలో మంగళ వారం సాయంత్రం నర్సాపూర్ శివారులోని రైస్ మిల్ వద్ద గొర్రెలను ఉంచారు. ఈ గొర్రెల మేత కోసం నరసింహ రామప్ప మామ అల్లుళ్ల ఇద్దరు కలిసి గొర్రెల మేత కోసం మెదక్ వెళ్దామని నర్సాపూర్ చౌరస్తా కు వచ్చారని తెలిపారు. ఈ క్రమంలో సంగారెడ్డి నుండి ఒక బ్లూ కలర్ కారు వచ్చి వారి దగ్గర ఆగింది కారులో ఉన్న వ్యక్తులు మీరు ఎక్కడికి పోవాలి మా కారులో ఎక్కండి మెదక్ 100 రూపాయలు అవుతాయని వారిని కారులో ఎక్కించుకున్నారు. కారు మెదక్ వైపు వెళ్లిపోయి మార్గమధ్యంలోని వెంకటరావుపేటవద్ద రాగానే కారులోని గుర్తుతెలియని వ్యక్తులు మీ దగ్గర ఉన్న డబ్బులు మొత్తం ఇవ్వాలి లేకుంటే చంపేస్తామని బెదిరించి కొట్టారని తెలిపారు. వెంకట్రావు ఫైట్ దాటగానే కారును పక్కకు తిప్పి సెల్ ఫోన్లు గుంజుకొని పిన్ నెంబర్ చెప్పమని అడగారని చెప్పగానే సెల్‌ఫోన్‌లో ఉన్న డబ్బులను ఫోన్ పే చేసుకు న్నారు. అంతేగాక తన వద్దనున్న డబ్బులను సైతం గుంజుకున్నారని తెలిపారు. నరసింహ 1500 డబ్బులు, రామప్ప అకౌంట్లో నుండి 4,500 డబ్బులు డ్రా చేసుకున్నట్లు తెలిపారు. అంతేగాక సంగారెడ్డి రోడ్లో క్లాసిక్ గార్డెన్ వద్ద ఇదే వ్యక్తులు స్కూటీ పై వస్తున్న ఆందోల్ మండలం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన మేకల కొండయ్య స్కూటీ ని ఆపి అతని వద్దనున్న 350 రూపాయలు ఫోను, పర్స్ ను బలవంతంగా లాక్కొని వెళ్లిపోయినట్లు తెలిపారు ఈమేకల కొండయ్య పర్స్ లో ఏటీఎం కార్డ్ ఆధార్ కార్డ్ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నట్లు తెలిపారు.గుర్తుతెలియని వ్యకులను చూస్తే గుర్తు పట్టగలమని బాధితులు తెలిపారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు.

## బస్వాపూర్‌లో వ్యక్తి హత్య

**వివరాలు వెల్లడించిన ఎస్ఐ విశ్వజన్**

**పుల్‌కల్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో పాత కక్షలతో గ్రామానికి చెందిన పుట్ట రాములు(50)ను అదే గ్రామానికి చెందిన బేగరి శివ క్రాంతికుమార్, భార్య లక్ష్మీ(మంగ), గొల్ల మాణయ్య, భార్య లింగమ్మ మరి కొందరితో కలిసి మారణాయుధాల తో దాడి చేసి హత్య చేశారు. ఎస్ఐ ఎన్.విశ్వజన్ కథనం ప్రకారం... బేగరి జయమ్మను హతుడు పుట్ట రాములు, కుమారుడు అనిల్‌కుమార్, డప్పు వినీత్ మే 6న కిడ్నాప్ చేసి గొంతు నులిమి హత్యచేసి మృత దేహాన్ని మెదక్ జిల్లా చేగుంట వద్ద దహనం చేశారన్నారు. ముగ్గురు నిందితులపై కేసును నమోదు చేసి రిమాండ్‌కు పంపామన్నారు.

బెయిల్‌పై వచ్చిన ముగ్గురు నిందితుల్లో ఒకరైన రాములుపై విచక్షణ రహితంగా దాడిచేసి మృతి చెంది ఉంటాడని అక్కడే వదిలేసి పరారయ్యారు. ఇది గమనించిన స్థాని కులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రుడు రాములును చికిత్స నిమిత్తం 108 వాహనంలో సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. రాములు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం రాములును ఉస్మానియా ఆసు పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడన్నారు. సంఘటన స్థలాన్ని డిఎస్‌పి సత్తయ్య, జోగిపేట సిఐ అనిల్‌కుమార్, పుల్‌కల్ ఎస్ఐ విశ్వజన్ సందర్శించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు, గ్రామంలో బందోబస్తును ఏర్పాటు చేశామని ఎస్ విశ్వజన్ వివరించారు.

## చిక్కడపల్లి ట్రాఫిక్ పిఎస్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్



డ్రంక్ డ్రైవ్‌లో భాగంగా తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలు

**చిక్కడపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త:** రాంనగర్ అజామాబాద్ వెళ్లేదారిలో చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలు నేతృత్వంలో స్థానిక ఎస్ఐ యాదగిరితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పది మందిపై కేసులు నమోదు చేశారు. చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు నేతృత్వంలో జరిగిన ఈ డ్రైవ్‌లో స్థానిక ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని తనిఖీలు నిర్వహించి కేసులు వేశారు. తొమ్మిది మందిపై మొదటిసారి మద్యం తాగి నడిపిన వారిపై కేవలం రూ.3100 చొప్పున ఫైన్ విధించి వారి వద్ద రూ.27వేల9 వందలు, మరో వ్యక్తికి రూ.3100 ఫైన్ విధించడమే కాకుండా ఆయనకు మూడు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. వీరందరిని నాంపల్లి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి పై మేరకు తీర్పును ఇవ్వడం జరిగిందన్నారు. నగర సీపీ, జాయింట్ సీపీల ఆదేశాల మేరకు ఎప్పుడైనా ఎక్కడైన డ్రంకన్ డ్రైవ్ 24బై7లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ ఇచ్చి కోర్టులో హాజరుపరుస్తామని హెచ్చరించారు.

## 'అన్నపూర్ణ పురస్కారం-గురు పురస్కారం'



కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభిస్తున్న మురళీ నంభుద్రి, లావణ్యశ్రీనివాస్‌గౌడ్

**చిక్కడపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త:**
మహా శాస్తా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 'అన్నపూర్ణ పురస్కారం-గురు పురస్కారం' ప్రదానోత్సవ సభ బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. నిర్వాహక సంస్థ వ్యవస్థాపకులుఉ గురుస్వామి డాక్టస్ సుదగాని రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ డిపోవేషనలన గ్రూప్ చైర్మన్ శివనరసింహన్ తంత్రి, నిర్వాహక సంస్థ వైస్‌చైర్మన్ దీటి వెంకట సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి ములుగు రమేశ్, కార్యదర్శి వీర శ్రీకాంత్ పటేలన, సంయుక్త కార్యదర్శి రావుల నాగరాజు, ట్రస్ట్ సభ్యులు చింత నాగేశ్వర్‌రావు, సూర్వి బాల్ రాజ్‌గౌడ్, కంద వెంకటరాజు(నానాజి), కోల్లి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా శభరిమల మాళకాపురం పూర్వ మేల్‌శాంతి బ్రహ్మశ్రీ మురలీ నంభుద్రి, గౌతమి ఇండస్ట్రీస్ చైర్మన్ బాల్‌రాజ్ మూదిరాజ్, గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య-శ్రీనివాస్ గౌడ్, దక్షిణమధ్యరైల్వే మజ్దూర్ యూనియనన చైర్మన్ ఆర్.రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 8, ప్రభాతవార్త**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పంతొమ్మిది లక్షల ఏనభై వేల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జి. రవి, గోపి, ఆంజనేయులు, నారాయణ, చిన్న కన్న, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, రాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి దీపోత్సవ వేడుకలకు ఎర్రబెల్లి సతీష్ రావుకు ఆహ్వానం



సతీష్ రావును ఆహ్వానిస్తున్న పండితుల బృందం

**కూకట్‌పల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త**
కార్తీక మాసం సందర్భంగా కోటి దీపోత్సవ వేడుకలకు బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావుని ముఖ్య అతిథులుగా పాల్గొనాలని పండితుల బృందం బుధవారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్తీక మాసం సందర్భంగా గాజులరామరంలో శ్రీశ్రీశ్రీ నకులేశ్వరీదేవి సిద్ధిపీఠం వారి ఆధ్వర్యంలో ఈనెల 24 నుండి 28 వరకు జరగనున్న కోటి దీపోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కోరారు. ఆహ్వాన పత్రికను అందజేసిన వారిలో పండితులు కజ్జపు అఖిలేశ్వర్ శాస్త్రి, తిరునగిరి నరేంద్ర ఆచార్యులు, వారి వేద పండితుల బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్క్‌లో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం



మొక్కలు నాటుతున్న దృశ్యం

**పేట్ బషీరాబాద్, అక్టోబర్ 8, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గోదావరి హోమ్స్ జి.హెచ్.ఎం.సీ పార్క్‌లో రూ.28.2 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ.వివేకానంద, డీసీ నర్సింలుతో కలిసి 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారచంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, కాలనీ అధ్యక్షులు తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, సిద్ధిరాములు, సుమేర్ సింగ్, గోవర్ధన్ రెడ్డి, చంద్రా రెడ్డి, శ్రీదేవి, సంజీవ్ రెడ్డి, వీరారెడ్డి, నార్లకంటి దుర్గయ్య, సాయి బాబా, నాగదీప్ గౌడ్, పాపయ్య దొర, మహేష్, శ్యామ్, శివ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో మార్పుకోసం ధీరజ్ పుస్తకం!



**చిక్కడపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త:** మానవ విలువల గొప్పతనాన్ని తెలియజేయడానికే సినీనటుడు,రచయిత రమేష్ ధీరజ్"జీవితంలో మార్పుకోసం" అన్న అద్భుతగ్రంథాన్ని రాశారని ప్రముఖ కవి మాజీ మైన్స్ డైరెక్టర్ డా.వి.డి.రాజగోపాల్ పేర్కొన్నారు.భారతీయ సాహిత్య అనువాద పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి కళారత్న డా.బిక్కి కృష్ణ అధ్యక్షతన హైదరాబాద్ ఆర్టీసి క్రాస్ రోడ్ లోని కాళా భారతిలో రమేష్ ధీరజ్ రాసిన జీవితంలో మార్పుకోసం గ్రంథావిష్కరణ జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.వి.డి.రాజగోపాల్ మాట్లాడుతూ ధీరజ్ చిన్న వయసులో చనిపోయినా అక్షరాల రూపంలో మంచిభావాల రూపంలో ఆయన బతికే ఉంటాడని తెలిపారు. ప్రముఖ కవయిత్రి డా.పి.విజయలక్ష్మి పండిట్ మాట్లాడుతూ రమేష్ ధీరజ్ పుస్తకంలోని ప్రతి మాటా నేటి యువతకు మార్గదర్శకంగా ఉందని చెప్పారు.కొడుకు ధీరజ్ రాసిన పుస్తకాన్ని ఆతని మరణానంతరం ముద్రించి ఆవిష్కరించిన ఆతని తల్లి యం.రమాదేవి త్యాగం వెలకట్టలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కథారచయిత పెద్దూరి వెంకటదాసు ,ధీరజ్ సోదరుడు గోపీనాథ్ లతో పాటు నలభైమంది కవులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రదాన పార్టీలకు తగిన గుణపాఠం చెపుతాం



అభివారం చాటుతున్న తెలంగాణ ఉద్యమకారులు

**సైఫాబాద్, అక్టోబరు 8 ప్రభాతవార్త:** గత అసెంబ్లీ ఎన్నికల సందర్బంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను విస్మరించిన నేపథ్యంలో నవంబరులో జరగనున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల నుంచి ఉమ్మడి అభ్యర్థిని పోటీకి నెలబెడతామని ఉద్యమకారులు హెచ్చరించారు. మంగళవారం సైఫాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియంలోని భాస్కర ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమకారుల జెఎసి ఆధ్వర్యంలో సమాలోచన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ జర్నలిస్టు మోహన్ బైరాగి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వివిధ ఉద్యమ సంఘాల, ఉద్యమ జెఏసిల, పార్టీల నేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించకుండా కెసిఆర్ ప్రభుత్వం దశాబ్దకాలం అణిచివేతకు పాల్పడిందని వారు ఆరోపించారు. నేడు ఉద్యమకారుల పోరాటాల ఫలితంగానే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా రెండేళ్ళ క్రితం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. ఇప్పటి వరకు కనీసం ఉద్యమకారుల గుర్తించడానికి ఒక కమిటీని కూడా ప్రకటించకపోవడం దారుణమన్నారు. అందువల్లనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా ప్రదాన పార్టీల అభ్యర్థులను ఓడించి ఉద్యమకారుల సత్తా చాటుతామని వారన్నారు. సమాలోచన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘాల నేతలు ప్రపుల్ రామిరెడ్డి,నల్లా రాధాకృష్ణ, చంద్రన్న, డాక్టర్ చీమా శ్రీనివాస్, తుల్జారెడ్డి, కంచర్ల బద్రి, షేక్ షావాలి, యాదగిరి, వెంకటమల్లయ్య, అంజలి, రాంబాబు, లావణ్య, సుధాకర్,ప్రొఫెసర్ తిరుపతి, డా.షోయబ్, 1969 తెలంగాణ ఉద్యమకారులు బాలకిషన్‌రావు, రాందాస్, అన్వర్ పటేల్, పండుగౌడ్, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కోసం మురుగు నీటిలో కార్డుదారులు

**ప్రతి నిత్యం పొంగుతున్నా పట్టించుకోని అధికారులు**

**బేగంపేట అక్టోబరు 8,ప్రభాతవార్త**
ఆ గల్లీలో నిత్యం మురుగు నీరు పొంగి పొర్లుతూ ప్రవహిస్తూనే ఉంటుంది.అదే ప్రాంతంలో రేషన్ దుకాణం ఉండటంతో రేషన్ కోసం వచ్చిన వారు మురుగు నీటిలోనే నిల్చొని రేషన్ సరుకులు తీసుకోవాల్సి న దుస్థితి బేగంపేట ప్రకాశంనగర్‌లో నెలకొంది.ప్రతి నెలా రేషన్ కోసం వచ్చే మహిళలు,వృద్ధులు మురుగు నీటిలోనే నడుచుకుంటూ వెళ్లాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గల్లీలో పొంగుతున్న డ్రైనేజీ నీరు ఒక రోడ్డు నుంచి మరొక రోడ్డు వరకు పారుతుండటంతో ఆ గల్లీలో నివాసం ఉండే వారు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డ్రైనేజీ నీటిలో నుంచి బయటకు వస్తున్న వ్యర్థాలు తీవ్ర దుర్వాసన వెదజల్లుతుండటంతో ఆ ప్రాంతం తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు వాపోతున్నారు.ప్రతి నిత్యం పాఠశాలకు వెళ్లే చిన్నారులు కూడా ఈ మురుగు వ్యర్థాల నుంచే నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుందని,బేగంపేట వాటర్ వర్క్స్ కార్యాలయానికి రెండు లైన్ల పక్కనే ఈ మురుగు రోడ్డుపై పారుతున్నా వారు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఒక వైపు నెల నెల రేషన్ కోసం వచ్చే వారు ఇబ్బంది పడుతుండగా మరో వైపు అదే గల్లీలో ఉంటూ ప్రతి నిత్యం ఇంటి నుంచి బయటకు వెళ్లే వారు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు,రేషన్ సరుకుల కోసం వస్తున్న కార్డు దారులు కోరుతున్నారు.



మురుగు నీటిలోనే రేషన్ కోసం వేచి ఉన్న స్థానికులు.

## మాజీ కేంద్రమంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్‌కు ఘననివాళి



భెల్‌లో స్వర్గీయ రామ్‌విలాస్ పాశ్వాన్‌చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర లోక్‌జనశక్తిపార్టీ లేబర్ సెల్ జనశక్తి అధ్యక్షులు సురేందర్, కార్మిక నాయకులు

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 8 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర లోక్‌జనశక్తి పార్టీ రాంవిలాస్ లేబర్‌సెల్ జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు జి.సురేందర్ ఆద్వర్యంలో మాజీ కేంద్రమంత్రి వర్యులు రామ్‌విలాస్ పాశ్వాన్ వర్థంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ విలాస్ పాశ్వాన్ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు సురేందర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా కాంట్రాక్టు కార్మికులు, బెల్ ఉద్యోగ సిబ్బంది పాశ్వాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధి కోసం కూలీలు, కాంట్రాక్టు కార్మికుల ఉన్నతి కోసం రామ్ విలాస్ పాశ్వాన్ విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ ఆదేశాల మేరకు అన్ని రాష్ట్రాలలో రామ్ విలాస్ పాశ్వాన్ వర్థంతి వేడుకలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. చిరాగ్ పాశ్వాన్ తండ్రికి తగిన తనయుడుగా నేడు కేంద్రంలో మంత్రిపదవిలో ఉంటూ బిహార్ ఫస్ట్ బీహార్ ఫస్ట్ నినాదంతో బీహార్ అభివృద్ధి కోసం ఎన్నికల బరిలో ఉన్న చిరమ అధిక మెజారిటీతో గెలుపు ఖాయమన్నారు. బీహార్ సీఎం పదవి చేపట్టిన అనంతరం చిరాగ్ పాశ్వాన్ దేశంలో నూతన ఉరవడిని సృష్టించబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనశక్తి మజ్దూర్ సభ సభ్యులు పెంటయ్య, గౌస్, సైదయ్య,రాజు, సురేశ్, చారీ, నర్సింహా, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘసంస్కర్త రఘుపతి వెంకటరత్నం నాయుడు



ప్రసంగిస్తున్న కొల్లేటి దామోదర్‌గుప్త

**చిక్కడపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త:** ప్రముఖ సంఘసంస్కర్త, విద్యావేత్త రఘుపతి వెంకటరత్నం నాయుడు అని తెలంగాణ పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త అన్నారు. బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికపై ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన సంఘసంస్కర్త రఘుపతి వెంకటరత్నంనాయుడు సంస్మరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కొల్లేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ ఎందరో అనాథలను చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించారని, దేవదాసి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి శైలజామిత్ర, గాయకుడు టి.రామోజి, గానసభ పాలకమండలి సభ్యురాలు గుండవరపు గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనంకు నిధులు ఇవ్వాలని కమిషనర్‌కు వినతి



హైదర్షాకోట్‌లోని అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కమీషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రం ఇస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి.

**నార్సింగి, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ కమీషనర్ శరత్‌చంద్రకు మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మంజూరు అయిన నిధులతో భవనం నిర్మాణం కొంత పూర్తయ్యిందని, మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు ఇవ్వాలని అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు చరణ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కోరామని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి కమీషనర్‌కు ఫోన్‌చేసి, నిధులు విడుదల చేయాలని ఆదేశించారని వివరించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు కమీషనర్‌ను కలిసి నిధులు ఇవ్వాలని కోరామని, కమీషనర్ నిదులు త్వరలోనే విడుదల చేస్తామని మాట ఇచ్చినట్లు తెలిపారు. సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పందిస్తున్న తీరు ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని, వెంటనే పరిష్కరిస్తుండడం వల్లనే వరుసగా నాలుగుమార్లు రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజ లు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం భారీ మెజారిటీతో ఐదోమారు గెలిపించుకునేందుకు ఇక్కడి ప్రజలు సిద్దంగా ఉన్నారని రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

## రూ.12.99లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

**హైదరాబాద్,అక్టోబర్8,ప్రభాతవార్త:** లైఫ్ సర్టిఫికేట్ అంటూ ఓ రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగిని మాయమాటలతో బురిడి కొట్టించి రూ.12.99లక్షలతో సైబర్‌నేరగాళ్లు దోచుకున్నారు. ఇటీవల పంజాబ్ నేషనల్ బ్యాంక్ లైఫ్ సర్టిఫికేట్ పేరిట లింక్ అతన్ను చేసాడు. వెంటనే క్లిక్ చేసయగానే వివరాలను అడగడంతో సైబర్ నేరగాళ్లకు ఇచ్చేసాడు. అనంతరం బ్యాంక్ లోగో డిపితో వాట్సాప్‌లో ఆయన్ను సంప్రదించి లైఫ్ సర్టిఫికేట్ సిద్ధం చేసేందుకు ఓ ఏపికే ఫైల్ పంపించి ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. సదరు రిటైర్డ్ ఉద్యోగి నిజమేనని నమ్మి వాళ్ల చెప్పినట్లు చేశాడు. కాసేపటికే సేవింగ్ ఖాత నుంచి రూ.12.99లక్షలు మాయమయ్యాయి. మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.



మణికొండ మున్సిపల్ పరిధిలోని మంచినీటి సమస్యలను పరిష్కరించాలని జల మండలి జీఎం, మేనేజర్‌లను కలిసిన ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ ప్రతినిధుల బృందం

# రాకేష్ కిశోర్‌ను తక్షణమే అరెస్టు చేయాలి : చెన్నయ్య

**సైఫాబాద్, అక్టోబరు 8 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయిపై కోర్టులో దాడికి పాల్పడ్డ మతోన్మాది రాకేష్‌కిశోర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది మాల మహానాడు కార్యకర్తలు బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేసి, రాస్తారోకో చేపట్టారు. రాకేష్ కిశోర్ చిత్రపటాన్ని కార్యకర్తలు చెప్పులతో కొట్టి దహనం చేశారు. ఆయనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య మాట్లాడుతూ రాకేష్ కిశోర్ ప్రధాన న్యాయమూర్తి అయిన గవాయిపై బూటుతో దాడికి పాల్పడ్డ తీరు దారుణమని తీవ్రంగా ఖండించారు. ఇది మతోన్మాదుల ముఠా చేయించిన దాడియే అని విమర్శించారు. తక్షణమే నిందితుడిని అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు, నాయకులు బైండ్ల శ్రీనివాస్, ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

**ఆర్‌పిఐ తీవ్రంగా ఖండన**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై న్యాయవాది కోర్టు హాల్‌లోనే బూటుతో దాడికి పాల్పడటం దారుణమని, న్యాయవాది వృత్తికే అవమానమని, సిగ్గు చేటని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలుగు రాష్ట్రాల చీఫ్ కో-ఆర్డినేటర్ టి.పద్మారావు చెప్పారు. అతన్ని తక్షణమే అరెస్టు చేయాలని, దీని వెనుక ఎవరి కుట్ర దాగిఉన్నదో కేంద్రం విచారణ చేపట్టి బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే ఆయన్ని అరెస్టు చేయాలని పద్మారావు డిమాండ్ చేశారు.



అంబేద్కర్ విగ్రహం ఎదుట రాకేష్ కిశోర్ ఫోటోను దగ్ధం చేస్తున్న మాల మహానాడు కార్యకర్తలు

## రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి

**-జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్**

**హైదరాబాద్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**
జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతి తీసుకోవాలనీ జిల్లా ఎన్నికల అధికారి ,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు.జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సీపీఆర్వో విభాగంలో ఎంసీఎంసీ, మీడియా కేంద్రంను జిల్లా ఎన్నికల అధికారి , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రారంభించారు. ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్ కేబుల్, సోషల్ మీడియా, ఈ - పేపర్, రేడియో, ఇతర ఆన్‌లైన్, ఎలక్ట్రానిక్ మాధ్యమాల్లో ప్రకటనలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల నుండే అనుమతి తీసుకోవాలనీప్రింట్ మీడియాలో ప్రకటనలకు సంబంధించి పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ప్రచార ప్రకటనల కోసం ఎంసీఎంసీ అనుమతి తప్పనిసరి అన్నారు. అలాగే రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్‌లు ప్రకటనల కోసం ఎంసీఎంసీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు.ప్రింటింగ్ ప్రెస్ ప్రింట్ చేసిన కరపత్రాలపై పబ్లిషర్ పేరు, అడ్రస్, హ్యాండ్ బిల్ ఇతర పత్రాలు ముద్రించిన సందర్భంలో తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని అధికారి సూచించారు.మీడియా కేంద్రం ద్వారా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం మీడియా ప్రతినిధులకు అందించాలని పిఆర్ఓ విభాగం అధికారులకు సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి చైర్మన్‌గా ఎంసీఎంసీ కమిటీ ఏర్పాటు జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ఈ కమిటీకి చైర్మన్‌గా , జిహెచ్ఎంసి ప్రజా సంబంధాల అధికారి మామిండ్ల దశరథం మెంబర్ సెక్రటరీగా వ్యవహరించనున్నారు.



ఎంసీఎంసీ, మీడియా కేంద్రం పరిశీలిస్తున్న ఆర్.వి.కర్ణన్ తదితరులు

## టిటిడి దేవాలయం అభివృద్ధిపై చర్చ

**సైఫాబాద్, అక్టోబరు 8 ప్రభాతవార్త:**
తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి) ఛైర్మన్ బి.ఆర్.నాయుడుని హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం లోకల్ అడ్వైజరి కమిటీ అధ్యక్షుడు, జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంకర్‌గౌడ్ హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవారి దేవాలయం అభివృద్ధి కోసం రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి బి.ఆర్.నాయుడుతో కీలకంగా చర్చించినట్లు తెలిసింది. దేవాలయం విస్తరణ, భక్తుల సౌకర్యాలు మెరుగుదల, రాబోయే ధార్మిక కార్యక్రమాలపై ప్రదానంగా చర్చ జరిగింది. ఆదే విధంగా కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయం సమీపంలో జనసేన పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ ప్రకటించిన 100 గదుల నిర్మాణానికి సంబంధించిన అంశాలపై చర్చ జరిగింది.

**టిటిడి డైరీలు-2026 విక్రయం ప్రారంభం**

తిరుమల తిరుపతి దేవస్థానములు ముద్రించిన నూతన సంవత్సరం డైరీలు-2026, 12 పేజీల శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి క్యాలెండర్ల విక్రయిం ప్రారంభమైంది. డైరీ ధర 150 రూపాయలు కాగా, క్యాలెండర్ ధర 130 రూపాయలుగా ఉంది. త్వరలో అన్ని రకాల క్యాలెండర్లు రానున్నాయి.

## ఆలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ సెక్రటరీ జనరల్‌గా ద్రోణంరాజు రవికుమార్ నియామకం

**చిక్కడపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త:** ఆలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ సెక్రటరీ జనరల్‌గా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం విద్యానగర్‌కు చెందిన బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకుడు ద్రోణంరాజు రవికుమార్ నియమితులయ్యారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఈ నెల 5వ తేదీన జరిగిన అలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్ సమావేశంలో అధ్యక్షుడుగా ఎస్.డి.శర్మ నియమితులు కాగా ద్రోణంరాజు రవికుమార్ సెక్రటరీ జనరల్ గా నియమితులైనట్లు ఫెడరేషన్ ఎన్నికల అధికారి కె.సీ.దావే బుధవారం ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ద్రోణంరాజు రవికుమార్ విలేకరులతో మాట్లాడారు. పన్నెండు సంవత్సరాల తర్వాత తెలంగాణ నుంచి తనకు అవకాశం లభించిందన్నారు. జాతీయ నాయకత్వం ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేయడానికి కృషి చేస్తానన్నారు. బ్రాహ్మణుల సంక్షేమం, వారి సమగ్రాభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరు రవికుమార్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు



చార్మినార్ విద్యుత్ డిఈ శ్రీ ధర్‌కు వినతి పత్రం అందజేస్తున్న చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం కమిటి ప్రతినిధులు

**చార్మినార్,అక్టోబరు 8 ప్రభాతవార్త :**
దీపావళి పండుగ సందర్బంగా విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులకలగకుండ అన్ని చర్యలు తీసుకున్నామని టిజిఎస్‌పిటిసిఎల్ చార్మినార్ డిఈ ఎం.శ్రీ ధర్ తెలిపారు. చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మీ మందిరం ట్రస్టీ సూర్య ప్రకాష్, గణేష్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటి సభ్యులు పారసాని వెంకటేష్,సచిన్‌లు బుధవారం నయాపూల్‌లోని చార్మినార్ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో డిఈ ఎం.శ్రీధర్‌ను కలిశారు.దీపావళీ పండుగ సందర్బంగా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో విద్యుత్ సరఫరాలో అసౌకర్యం కలగకుండ చర్యలు తీసుకోవాలని వారు డిఈకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా డిఈ శ్రీధర్ మాట్లాడుతూ దీపావళీపండుగ సందర్బంగా ఎటువంటి అసౌకర్యం కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేశారు.

## ప్రమాదావశాత్తు జారి పడి కార్మికుడు మృతి

**బంజారాహిల్స్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ప్రమాదావశాత్తు భవనం రెండో అంతస్థుపై జారిపడి కార్మికుడు మృతి చెందిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది.పోలీసుల కథనం ప్రకారం.. కార్వాన్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అజ్మత్(19) అల్కాపూర్ టౌన్‌షిప్‌లో వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. జహీరానగర్‌లో భవనంలో వెల్డింగ్ పనులు చేస్తుండగా ప్రమాదావశాత్తు జారి కిందపడిపోయాడు. తీవ్ర గాయాలపాలైన అతన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న సుపత్రిలో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చాగంటి కోటేశ్వరరావుకు సాహితీ పురస్కారం

**నాంపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, సుప్రసిద్ధ ప్రవచన రత్నాకర డా. చాగంటి కోటేశ్వరరావుకు సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య తెలిపారు. భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు తెలంగాణ సారస్వత పరిషత్తులో నెలకొల్పిన ఎండోమెంట్ నుండి ప్రతీయేటా బహూకరించే బ్రహ్మశ్రీ పోలూరి హనుమజ్జానకీరామశ్మ సాహితీ పురస్కారాన్ని ఈ సంవత్సరం చాగంటికి ప్రదానం చేస్తున్నారు. ఈ నెల 23 మంగళవారం రాత్రి 6గంటల నుండి హైదరాబాద్ తిలక్ రోడ్‌లోని సారస్వత పరిషత్తు ఆవరణలోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగే ఉత్సవంలో ఎం. వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ పురస్కారాన్ని అందజేస్తారని చెన్నయ్య పేర్కొన్నారు.

## నేతాజీనగర్‌కాలనీ సమస్యలపై కార్పొరేటర్‌కి వినతి



కాలనీ సమస్యలపై కార్పొరేటర్‌కు వినతిపత్రం అందిసున్న నేతాజీనగర్ వాసులు

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 8 ప్రభాతవార్త**
గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీనగర్‌కాలనీలో నెలకున్న సమస్యలపై స్థానిక కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డికి కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్ కాలనీవాసులతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్లు, శానిటేషన్ సిబ్బంది కొరతతో పలు ప్రదేశాల్లో చెత్తా,చెదారం పేరుకుపోయిందని స్థానికులు వాపోయారు. వీధిలైట్లు, డ్రైనేజీ ఔట్‌లెట్స్ లేకపోవడంతో మురికినీరు కాలనీలో నిల్వఉండి దుర్వాసన వస్తుందన్నారు.కాలనీ సమస్యలపై గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాదర్‌రెడ్డి కాలనీ సమస్యలపై సానుకూలంగా స్పందించారు. కాలనీలోని సమస్యలపై దృష్టి సారించి త్వరిత గతిన పరిష్కారం దిశగా అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్పొరేటర్‌ను కలిసిన వారిలో సాయిబాబా అలయ ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్ర శర్మ, కాలనీ వాసులు చిట్టెమ్మలాల్‌రెడ్డి, జయరెడ్డి, రాధారాణిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## ఉప్పర్‌పల్లిలో సినీనటి వర్షిణి సందడి



**అత్తాపూర్ అక్టోబరు8,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లిలో బుధవారం సిని నటి వర్షిణి సౌందరరాజన్ సందడి చేశారు.నూతన మినర్వా సీట్స్ అవుట్‌లెట్‌ను ఆమె ప్రారంభించారు.అనంతరం హర్షిని మాట్లాడుతూ...నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన స్వీట్లు అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆరిఫ్ హిరానీ ,నూరుద్ధిన్ హిరానీ,తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి

**హైదరాబాద్,అక్టోబరు8,ప్రభాతవార్త:**
దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచాలకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. భద్రతరీత్యా, జాగ్రత్తలపై నిరంతర పోలీసుల పర్యవేక్షణకై లైసన్సులు తప్పనిసరి చేస్తూ రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పోలీసులు నిర్ణయించి ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయించడానికి తాత్కాలికంగా ఏర్పాటు చేసే దుకాణాలు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని కమిషనరేట్లు వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేశారు. ప్రతి దుకాణదారుడు పేలుడు పదార్థాల చట్టం 1884, పేలుడు నియమాలు 1983 కింద లైసెన్స్ తీసుకోవాలని పోలీసులు తెలిపారు. లైసన్సులు పొందకుండా అక్రమంగా ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.


సిపిని కలిసి పూలమొక్కను అందజేస్తున్న టిఎన్జీవో ప్రతినిధులు

## సిపిని కలిసిన టిఎన్జీవో ప్రతినిధులు

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 8,ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా నూతన సీపీగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్‌ను బుధవారం సీపీ కార్యాలయంలో జిల్లా టిఎన్జీవోల ప్రతినిధులు మర్యాదపూర్వంగా కలిసి పూల మొక్కను అందజేశారు. జిల్లాలో ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన తనవద్దకు రావాలని సీపీ విజయ్‌కుమార్ సూచించినట్లు టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రమ్‌రెడ్డి తెలిపారు. ఉద్యోగాలు అందరూ కలిసి మెలిసి పని చేసి రాష్ట్రంలో జిల్లాను ఆదర్శంగా నిలుపాలని సీపీ సూచించనట్లు వివరించారు. కార్యక్రమంలో టిఎన్జీవోవల సహ అధ్యక్షులు నిమ్మ సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, మామిడాల రామ్మోహన్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు చెవిటి నగేష్, కార్యదర్శి సుమన్, ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలను డిఐఈవో ఆకస్మిక తనిఖీ


అధ్యాపకులతో మాట్లాడుతున్న డిఐఈవో రవీందర్‌రెడ్డి

**చిన్నకోడూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్‌రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని ప్రతి తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో సమావేశమై సిలబస్, ప్రాక్టికల్స్, రెగ్యులర్ అటెండన్స్‌పై తగు సూచనలుచేశారు. ప్రతి విద్యార్థి కళాశాలకు హాజరై రాబోయే వార్షిక పరీక్షలకు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలన్నారు. రాబోయే అకాడమిక్ సంవత్సరానికి ప్రతి ఒక్క విద్యార్థి కనీసం ఇద్దరినీ కళాశాలలో చేర్పించాలన్నారు.కళాశాలకు సంబంధించిన అన్ని రికార్డులను టీచింగ్ డైరీలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించి పనులు నాణ్యతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కాలనీలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి


తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని ఇస్తున్న సిపిఐ నాయకులు

చేర్యాల, అక్టోబరు 8, ప్రభాతవార్త : పట్టణ శివారులోని శ్రీరామ్‌నగర్, మొండిచింత కాలనీలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసి బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు దిలీప్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీల్లో సుమారు 80 నివాసాలు, 100 రేషన్ కార్డులున్నాయన్నారు. ప్రతి నెల రేషన్ సరుకులకు టౌన్‌కు వెళ్లాలంటే వృద్ధులు, వికలాంగులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి కాలనీలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండ కింది అరుణ్‌కుమార్, నాయకులు పోలోజు శ్రీహరి, రాళ్లబండి భాస్కర్, ఇప్పకాయల శోభ, తుమ్మలపల్లి అనిల్‌కుమార్, రాంప్రసాద్, కాలనీ వాసులు తేలు నర్సింహులు, చందర్, పొన్నం పరమేశ్వర్, చింతల బిక్షపతి, అంబదాసు, క్రిష్ణ, భాస్కర్, ముత్తిలింగం, అశోక్, రాములు, రవి, నర్సింహులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వరస్వామికి మకరతోరణం సమర్పణ

**చిన్నకోడూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండలపరిధిలోని మెట్టుపల్లి గ్రామ పంచాయతీ మదిర సలేంద్రిలోని పురాతన శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో దేవాలయ పునరుద్దరణ కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయినికి చిన్న కోడూరు గ్రామానికి చెందిన పానుగంటి రమేష్ కుమారుడు పానుగంటి నాగాస్రుజన్ రూ.20 వేల విలువైన మకరతోరణాన్ని స్వామికి సమర్పించారు. ఈసందర్భంగా దేవాలయ చైర్మన్ పానుగంటి నర్సింహాచారి మాట్లాడుతూ భక్తులు, దాతల సహకారంతో దేవాలయ పునర్‌నిర్మాణ పనులు పూర్తిచేసి భక్తులకు సేవలందించేందుకు సిద్ధమవుతుందన్నారు. దేవాలయంలోని పురాతన శివాలయానికి ధ్వజస్తంభం పునః ప్రతిష్ట అవసరంగా కాగా శ్రీలక్ష్మీనరసింహస్వామివారికి కవచాలు అవసరం ఉన్నాయన్నారు. భక్తులకు దాతలు సహకరించాలన్నారు. దేవాలయాలు అక్కన్న మాదన్నలచే నిర్మించడం జరిగిందన్నారు. ఆలయాల అభివృద్ధికి భక్తులు, దాతలు సహాయ సహకారాలు అందించి స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

## అవార్డులు సేవలకు లభించిన గౌరవం

**గుమ్మడిదల అక్టోబరు 8 ప్రభాతవార్త :** గుమ్మడిదల అంబేద్కర్ యూవజన సంఘం ఆధ్వర్యంలో నీలోఫర్ హాస్పిటల్ బ్లడ్ డొనేషన్ క్యాంప్ గతంలో చేయడం జరిగింది. ఐడిటీ బెస్ట్ పార్ట్నర్ అవార్డు, గుమ్మడిదల అంబేద్కర్ యూవజన సంఘం బుధవారం నీలోఫర్ హాస్పిటల్ సిఎస్ నాగజ్యోతి, సూపరింటెండెంట్ విజయ్‌కుమార్‌లు అంబేద్కర్ సంఘం తరపున అధ్యక్షుడు తుడుం రవిని సన్మాంచడం జరిగింది. అలాగే మండలంలో చురుకుగా పాల్గొంటూన్న మైత్రి ఫౌండేషన్ సేవలకు గుర్తింపుగా నీలోఫర్ ఆసుపత్రి నుంచి ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్‌కు సన్మానించి అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నీలోఫర్ హాస్పిటల్ సిఎస్ నాగజ్యోతి, సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ నీలోఫర్ ఆసుపత్రిలో తలసేమియా పిల్లలు, గర్భిణీల కోసం రక్తదాన శిబిరాలు ఆయా మండలలో గ్రామాలలో నిర్వహించినప్పుడు అక్కడ సేకరించిన రక్తాన్ని పలు సమస్యలతో అనారోగ్యంతో బాధపడుతున్న రోగుల వారికి ఉపయోగించి మరొక ప్రాణాన్ని కాపాడే విధంగా సహాయం చేస్తున్నందుకు వారి సేవలను గుర్తించిన చిరు సన్మానంతో అవార్డు సత్కరించడం జరిగిందన్నారు. అవార్డు సేవలకు లభించిన గౌరవమని, మాపై మరింత బాధ్యత పెరిగిందని అవార్డు గ్రహీతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సెక్రటరీ తుడుం రాజు, దాతరపల్లె కుమార్, ఆర్గనైజర్ సెక్రటరీ ఏంటికే. బాలేష్, తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ సంఘం సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి


కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, అక్టోబరు 8 (ప్రభాతవార్త):** కెసిఆర్ అవినీతి, అక్రమాలతో రాష్ట్ర ఖజానా దివాలా తీసినప్పటికీ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాండవుల బాలరాజుతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిమ్మిరెడ్డి, కుమార్ ఆధ్వర్యంలో బుధవారం తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్నబియ్యం, రూ.2 లక్షల రుణమాఫీతో పాటు కనీవినీ ఎరుగని రీతిలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ వంటి సాహసోపేత నిర్ణయాలతో ముందుకు వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సిబిఐకి అప్పగించగా, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల పంపిణీ, పర్యాటక శాఖ, సిఎం రిలీఫ్‌ఫండ్ తదితర శాఖల్లో కెసిఆర్‌తో పాటు ఆయన కుటుంబసభ్యులు చేసిన ఘనకార్యాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ బాధ్యులు సుఖేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డితో పాటు శ్రీగిరిపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షుడు పాండవుల వెంకట్, అమరేందర్‌రెడ్డి, చిత్ర ఆర్ట్స్ నర్సింలు, పొట్ట రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


అధ్యక్ష పదవికి నామినేషన్ వేస్తున్న తలకొక్కుల దుర్గాప్రసాద్

## పద్మశాలి సంఘం ఎన్నికలకు భారీగా నామినేషన్లు

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 8 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో జరుగనున్న పద్మశాలి సంఘం ఎన్నికలకు నామినేషన్ల గడువు బుధవారం చివరిరోజు కావడంతో పద్మశాలి కులస్తులు పెద్దసంఖ్యలో నామినేషన్లు వేశారు. పట్టణంలోని పద్మశాలి సంఘం భవనంలో ఎన్నికల పరిశీలకులు తలకొక్కుల రాజు నామినేషన్లను స్వీకరించారు. అధ్యక్ష పదవికి తలకొక్కుల దుర్గాప్రసాద్, వల్లందాసు సత్యనారాయణ, గాడిపల్లి శ్రీనివాస్, బొల్లిబొత్తుల దేవదాసు, ఉపాధ్యక్ష పదవికి కోట కిషోర్, తుమ్మ నర్సింలు, ప్రధాన కార్యదర్శి పదవికి గాడిపల్లి విజయ్‌కుమార్, గాడిపల్లి ఎల్లంరాజు, సహాయ కార్యదర్శి పదవికి సబ్బని నరేష్‌బాబు, దేవసాని హనుమాన్‌దాస్‌లు నామినేషన్లను దాఖలు చేస్తున్నట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. కాగా 9వ తేదీన నామినేషన్ల పరిశీలన, 10వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. 11వ తేదీన ఉదయం 11 గంటలకు నామినేషన్ వేసిన అభ్యర్థులతో ఎలక్షన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అదేరోజు సాయంత్రం 6 గంటలకు తుది జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. 13వ తేదీ సాయంత్రం 6 గంటలకు డమ్మీ బ్యాలెట్ పేపర్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. 19వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహించి 4 గంటలకు ఓట్ల లెక్కింపు, సాయంత్రం 5 గంటలకు గెలిచిన అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలిపారు. 5.30 గంటలకు గెలిచిన అభ్యర్థులచే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## జస్టిస్ గవాయిపై దాడి గర్హనీయం..

### సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్

**నారాయణఖేడ్, అక్టోబరు 8 ప్రభాతవార్త :** సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్‌పై లాయర్ రాకేష్ కుమార్ దాడి చేయడం సిగ్గుచేటని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ అన్నారు. లాయర్ రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంలో చేసిన వ్యాఖ్యలు "సనాతన ధర్మం పై అవమానం మేము సహించం" అని బిగ్గరగా అరుస్తూ డయాస్ వద్దకు వెళ్లి చీఫ్ జస్టిస్‌పై షూ విసరడానికి ప్రయత్నించడం దారుణమన్నారు. ఇది రాజ్యాంగంపై దాడిగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కొందరు దుష్టశక్తులే మతోన్మాద భావజాలం వ్యాప్తి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇటు వంటి చర్యలు భవిష్యత్తులో జరగకుండా కట్టుదిట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటనలు ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని ఆయన కోరారు.

### పాండురంగాశ్రమంలో భావానంద భారతి స్వామి జయంతి

**మర్కుక్, అక్టోబరు 8 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాండురంగ ఆశ్రమంలో బుధవారం ఆశ్రమ వ్యవస్థాపకులు భావానంద భారతి స్వామి 126వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి సమాధి ప్రాంతాన్ని వివిధరకాల పుష్పాలతో అలంకరించి వివిధ రకాల పుష్పాలు, క్షీరాలతో శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు. అలాగే పూలతో అందంగా అలంకరించిన ఊయలలో స్వామివారి చిత్రపటాన్ని ఉంచి డోలోత్సవాన్ని శోభాయమానంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి 56 రకాల మధుర పదార్థాలను నివేదించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.


గాంధీ విగ్రహానికి పాలభిషేకం చేస్తున్న ఆవుల రాజిరెడ్డి తదితరులు

## గాంధీ విగ్రహానికి క్షీరాభిషేకం

**వెల్దుర్తి, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండలంలోని యశ్వంతరావుపేట గ్రామంలోగల గాంధీ విగ్రహానికి టీపీసీసీ కార్యదర్శి, నరసపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి బుధవారం పాలాభిషేకం చేశారు. యశ్వంతరావు పేటలో గాంధీ జయంతి రోజున గుర్తుతెలియని కొందరు దుండగులు ఆయన విగ్రహన్ని ధ్వంసంచేసిన విషయం తెలుసుకున్న రాజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం అందించిన మహానుభావుడి విగ్రహాన్ని గ్రామంలో దుండగులు ధ్వంసం చేయడం దారుణమని ఆయన అన్నారు. ఇలాంటి చర్యలు సమాజంలో కలహాలను రేకెత్తిస్తాయని ప్రతిఒక్కరు గాంధీజీ చూపిన అహింసా మార్గాన్ని అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు. ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠిన శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ వెల్దుర్తి మండలం లోని యశ్వంతరావు పేటలో దారుణం చోటు చేసుకోవడం అతి దారుణం అన్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తమై యువకులపై గ్రామస్తులపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి. నాయకులు మహేష్ రెడ్డి. సుధాకర్‌గౌడ్. మల్లేశం,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుడి కుటుంబానికి డిఇవో పరామర్శ

**చిన్నశంకరంపేట, అక్టోబరు 8,ప్రభాతవార్త:** మండల పరిధి కొండాపూర్ గ్రామానికిచెందిన వ్యాయమ ఉపాధ్యాయుడు శ్యామ్ చిన్నకుమారుడు ప్రభాస్ ఇటీవల డెంగీ వ్యాధితో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్ బుధవారం బాధితకుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట వ్యాయమ ఉపాధ్యాయులు ఎస్జీఎఫ్ సెక్రటరి నాగరాజు, శ్రీనివాస్, అలి నరేష్, శ్రీను, దేవానంద్, మనోహర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**గజ్వేల్, అక్టోబరు 8 (ప్రభాతవార్త):** బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే ప్రభుత్వం పనిచేస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు.బుధవారం మైనంపల్లి హనుమంతరావు గజ్వేల్‌కు విచ్చేసిన సందర్భంగా మాజీ ఎంపిటిసి పంజాల ప్రశాంతి రాజు గౌడ్‌కు చెందిన మల్లికార్జున ఎంటర్‌ప్రైజెస్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంజాల రాజుగౌడ్ ఏర్పాటుచేసిన మల్లికార్జున ఎంటర్‌ప్రైజెస్‌లో రిలయన్స్‌కు సంబంధించిన శీతల పానీయాలు అందుబాటులో ఉంటాయని గజ్వేల్, దౌల్తాబాద్ మండలాలకు సంబంధించి డీలర్‌షిప్ తీసుకున్నట్లు తెలిపారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు సూచించారు. ఆయన వెంట టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, కప్పర భానుప్రకాష్‌రావు, క్యాసారం బాబా, మామిడి కృష్ణ, ఎన్నెల్లి స్వామి, వివిధ మండలాల అధ్యక్షులు ఉన్నారు.


అమ్మవారిని దర్శించుకుంటున్న కేంద్ర బృందం సభ్యులు

## ఏడుపాయల వనదుర్గ భవాని మాతను దర్శించుకున్న కేంద్ర బృందం సభ్యులు

**పాపన్నపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త :**

**పాపన్నపేట, అక్టోబరు 8 ప్రభాతవార్త :** ఏడుపాయల వనదుర్గ భవాని మాతను వరద నష్టం అంచనాకు వచ్చిన కేంద్ర బృంద్రం సభ్యులు డాక్టర్ కే పొన్ను స్వామి, వినోద్ కుమార్,అభిషేక్ కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి దర్శించుకున్నారు. వారు బుదవారం సాయంత్రం ఏడుపాయలకు చేరుకోగా ఆలయ ఇంచార్జి కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం రాజగోపురం లో ఏర్పాటు చేసిన ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు శాలువాతో సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు. వీరి వెంట జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్‌డిఓ రమాదేవి ఆలయ అధికారులు ఉన్నారు.

## నర్సాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐకెపి సిబ్బంది

**నర్సాపూర్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ఐకెపి ఆధ్వర్యంలో నర్సాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వర్షాకాలంలో ఖరీఫ్ పంటలు రైతులు పండించడంతో బుధవారం నర్సాపూర్ మండలంలో ఐకెపి ఏపిఎం సంగమేశ్వర్ గ్రామ సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమక్షంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి, మంతూరు, కాజీపేట, తుజాల్పూరు, బ్రాహ్మణపల్లి రామచంద్రపురం, తుల్జారాంపేట, గూడెం గడ్డ,మహ్మదాబాద్, మూసాపేట్,చింతకుంట తదితర గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల పంటలకు గిట్టుబాటు ధర లభిస్తుంది ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు కార్యదర్శి లతోపాటు ఏపిఎం సంగమేశ్వర్, సీసీలు నర్సింలు, నాగరాజు,రవీందర్, ప్రవీణ, దేవి సింగ్, కేంద్రాల ఇన్చార్జీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొమురవెల్లి, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గౌరాయి పల్లి గ్రామానికి చెందిన సాయి రోడ్డుప్రమాదంలో గాయలకు గుర్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా బాధిత కుటుంబీకులను బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి బుధవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబీకులకు ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన బోధన అందించాలి

**చిన్నశంకరంపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:** విద్యార్థులకు మెరుగైన బోధన అందించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని రిసోర్స్ పర్సన్ మహేందర్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశం నిర్వహించారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే విద్యార్థులపై నిరంతరం పర్యవేక్షణ, వారి బోధనపై సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి నెల 27న ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపధ్యాయులు దీప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మహిళా సమాఖ్య భవనంలో మాట్లాడుతున్న మహేందర్

# చుక్కలనంటిన కూరగాయాల ధరలు

## ప్రైవేటు మార్కెట్లలో దోచేస్తున్న దళారీలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబరు 29 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా కూరగాయల ధరలు ఆకాశానంటున్నాయి. టమాటాలు మినహా ఇతర కూరగాయాలు అన్నీ సెంచరీ దిశగా దూసుకెళ్తున్నాయి. దీంతో ధరలు ఎప్పుడు తగ్గుతాయోనని వినియోగదారులు ఆశగా చూస్తున్నారు. కొద్ది రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కూరగాయల రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేలల్లో నీరు చేరి వేరుకు గాలి అందక ఎక్కడికక్కడ తోటలు కుళ్లిపోతున్నాయి. చీడపీడల బెడద అధికమైంది. తెగుళ్ల సోకి పంటలు

**రైతుల వెన్నువిరిచిన వానలు**
**మూడు నెలలుగా ప్రతికూల వాతావరణం**
**చీడపీడలు, తెగుళ్ల బెడదతో**
**కూరగాయతోటలన్నీ ఎండుముఖం**
**తాజాగా వరుస వర్షాలతో కుళ్లిపోతున్న పంటలు**
**పూర్తిగా పడిపోయిన దిగుబడులు**
**టమోటా మినహా అన్ని ధరలకూ సెంచరీ దిశగా రెక్కలు**
**ఆకు కూరల ధరలూ భారమే**
**కొనలేక విలవిల్లాడుతున్న సామాన్యుడు**

దెబ్బతిన్నాయి. ఫలితంగా కూరగాయల దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. దెబ్బతిన్న కూరగాయల తోటలు తీసివేసి కొత్త పం టలు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. కొత్త పంట మార్కెట్‌లోకి వస్తే తప్ప కూరగాయల ధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉండదు. సాధారణంగా కూరగాయల సాగు ఏప్రిల్, మే మాసాల్లో మొదలు పెట్టి మూడు నుంచి నాలుగు నెలలలో


రైతులు దిగుబడి తీస్తారు.

**రైతులకు కోలుకోలేని దెబ్బ**

ఈ సారి ఏప్రిల్, మే మాసాల్లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. జూన్ మాసంలో వర్షాలు లేకపోయినా.. బోరు బావుల ద్వారా కూరగాయల పంటల్ని కాపాడుతూ వచ్చారు. జూలై మొదటి వారం నుంచి వానలు మొదలయ్యాయి. తాజాగా కురుస్తున్న వానలు కూరగాయల తోటలకు సానుకూలంగా ఉంటాయని రైతులు ఆశించారు. కాని.. తెరపి లేకుండా అన్ని మండలాల్లో ముసురు వానలు కురువడం వల్ల కూరగాయల రైతులను కోలుకోలేని దెబ్బ తీసింది. వానల కారణంగా కూరగాయ తోటలు దెబ్బతిన్న ప్రభావం రైతుబజార్లపైన ప్రైవేటు మార్కెట్లపైన స్పష్టంగా కనిపిస్తోంది. ఎప్పుడు నిండుగా కనిపించే రైతుబజార్లు ప్రస్తుతం కూరగాయలు లేక వెలవెలబోతున్నాయి. స్థానికంగా పండించే వంకాయ, బెండకాయలాంటి కూరగాయలు, ఆకుకూరలు రైతుల వద్ద దొరకడం లేదు. ఉన్న కొద్దిపాటి దెబ్బతిన్న పంటను రైతుబజార్లకు తీసుకువచ్చి అమ్ముతున్నారు. స్థానికంగా ఉత్పత్తి పడిపోవడంతో టమోటా మినహా దాదాపు అన్ని కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఇది వినియోగదారులకు భారంగా మారుతోంది.

గత మూడు నెలలుగా వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా తీగజాతి కూరగాయ పంటలైన బీర, కాకర, దొండ, సొర తదితర తోటలకు వేల్పులు తెగులు.. బూజు తెగులు, బూడిద తెగులు వ్యాపించాయి. దీంతో పంటలు ఎక్కడికక్కడ ఎండిపోతున్నాయి. ఆకులు రాలిపోవడంతోపాటు పూతరాలిపోతోంది. మూడు నుంచి ఆరు మాసాలు ఉండవలసిన కూరగాయ తోటలో విత్తిన రెండు మూడు మాసాలు కూడా ఉండకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పాలకూర, కొతిమీర, పుదీన, తోటకూర, గోంగూర, తదితర ఆకుకూరలు సర్వనాశనం అవ్వడంతో ఎప్పుడూ అందుబాటులో ఉండే వాటి ధరలు కూడా సామాన్యుడి భారమవుతున్నాయి.

**సామాన్యుడిపై పెను భారం**

దిగుబడుల తగ్గటాన్ని సాకుగా చూపిస్తూ రిటైల్ మార్కెట్లలో మధ్య దళారీలు భారీగా దోచేస్తున్నారు. రాజధానిలోని ప్రధాన కూరగాయల మార్కెట్లలో హోల్సేల్ రేట్లకూ రిటైల్ రేట్లకు భారీగా వ్యత్యాసం కనిపిస్తోంది. మిర్యాల మండి, మాదన్నపేట్, గుడిమల్కాపూర్, సికింద్రాబాద్ మోండమార్కెట్, శంషాబాద్ మార్కెట్, ఎల్బీనగర్లోని ఎంటీఆర్ కూరగాయల మార్కెట్‌లలో ధరలు పరిశీలిస్తే.. చిక్కుడు కిలో 70 నుంచి 100 రూపాయలు, దొండ, కాకర, బీర 50 నుంచి 80 రూపాయలు, బీట్రూట్ రూ.60 నుంచి 70, సొర కాయ 25 నుంచి 35 రూపాయలు, వంకాయ కిలో 70 నుంచి 80 రూపాయలు, ఆలుగడ్డ 25 నుంచి 30 రూపాయలు, టమాట రూ.25 నుంచి రూ.30 చొప్పున అమ్ముతున్నారు. ఆకుకూరలు కొత్తిమీర పుదీనా కరివేపాకు సోయా మెంతము గోంగూర తోటకూర ధరలు కూడా భారీగా పెరిగాయి వర్షాల కారణంగా ఆకుకూరలలో ముఖ్యంగా కోతిమీరు ధర భారీగా పెరగటంతో మధ్యతరగతి వినియోగదారులకు కొనాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ దంపతులు

**రామచంద్రాపురం, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయాన్ని భారతీయ పట్టభద్రులు ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, తన ధర్మపత్ని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరితో కలిసి బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికిచేరుకున్న ఎమ్మెల్సీ దంపతులు ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## తుల్జాపూర్ చేరుకున్న పాదయాత్ర


తుల్జాపూర్ చేరుకున్న భవానీమాత భక్తులు

**మునిపల్లి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
ఈనెల 3న మునిపల్లి మండలం కంకోల్ నుంచి మహారాష్ట్రలోని తుల్జాపూర్‌కు కాలినడకన బయలుదేరిన భవానీమాత భక్తులు బుధవారం భవానీమాత మందిరానికి చేరుకున్నారు. గత ఆరురోజులుగా 250కి.మీ. కాలినడకన నడిచి అమ్మవారిసన్నిధిని చేరుకోవడం ఆనందంగావుందని భక్తులు తెలిపారు. ఈ పాదయాత్రలో భక్తులు రాజేష్‌స్వామి, వార్త అంజయ్య, కన్నాపాటిల్, శివకుమార్, విజయ్‌స్వామి, రాముపాటిల్, పరమేశ్వర్ స్వామి, మహేష్, చెన్నయ్య స్వామి, రాజు తదితరులతోపాటు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మర్పడ్గలో ఘనంగా పోషణ మాసం

**కొండపాక, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని చేర్యాల ప్రాజెక్ట్ సిడిపి రమాదేవి సూచించారు. బుధవారం మర్పడ్గ రైతువేదికలో కొండపాక సెక్టార్ స్థాయి పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలు, తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగహనకలిగి ఉండాలన్నారు. 6 సంవత్సరాల వయస్సు పిల్లలకు అందించే అహారం ప్రీస్కూల్ గురించి అవగాహన కల్పించారు. తాగునీటి విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రతలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కనకరాజు, సూపర్‌వైజర్ ఇందిర, ఎఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, అశావర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో సుఖప్రసవం

**కొండపాక, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
అంబులెన్స్‌లో ఓ మహిళకు 108 అంబులెన్స్ సిబ్బంది ప్రసవం చేశారు. గ్రామస్థులు తెలిపినవివరాలు కుకునూరుపల్లి మండలపరిధిలోని మేదినిపూర్ గ్రామానికి చెందిన భారతి అనే మహిళ బుధవారం ఉదయం 4.30 గంటలకు పురిటినెప్పులతో బాధపడుతుందని సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటి రాజు, పైలెట్ వంశీ వెంటనే గ్రామానికి చేరుకొని 108లో కుకునూరుపల్లి పిహెచ్‌సికి తరలిస్తుండగా మార్గంమధ్యలో పురిటినెప్పులు ఎక్కువకావడంతో అంబులెన్స్‌లోనే డెలివరీచేసి కుకునూరుపల్లి పిహెచ్‌సికి తరలించారు. మెరుగైనవైద్యం అవసరం ఉండడంతో అక్కడి నుండి గజ్వేల్ అసుపత్రికి తరలించారు.

## వరిపంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



ఇసోజిపేటలో వరిపంటను పరిశీలిస్తున్న విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు

**పుల్‌కల్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఇసోజిపేట గ్రామంలో సాగువుతున్న వరి పంటలను తెలంగాణ రైతువిజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు బుధవారం పరిశీలించారు. రైతు విజ్ఞానకేంద్రం సంగుపేట ఆధ్వర్యంలో రైతులకు గతంలో చిరుసంచుల వరివిత్తనాలు అందచేయగా రైతులు ఆవిత్తనాలతో పంటలను సాగుచేసుకుంటున్నారు. రైతులు సాగుచేసుకుంటున్న వరిపంటలను శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ.నిర్మల, డాక్టర్ కె.అరుణ, కె.రాహుల్ విశ్వకర్మలు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు గొల్ల వెంకటేశం, మంగలి రాములు, చెల్ల ముత్యంరెడ్డి, చాకలి మల్లేశం, తెలంగాణ రైతువిజ్ఞానకేంద్రం ప్రొఫెషనల్ ఎస్.శ్రీకాంత్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లాలు ధ్వంసంచేసిన వారిపై చర్యలుతీసుకోండి

**-మున్సిపల్ అధికారులకు మాజీ కౌన్సిలర్ వినతి**


మున్సిపల్ అధికారులకు ఫిర్యాదుచేస్తున్న మాజీకౌన్సిలర్ రాములునేత

**జహీరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
మున్సిపల్ పరిధిలోని ఐడిఎల్‌ఎంటి కాలనీలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాలనీలో ఏర్పాటుచేసిన మురికికాలువలు, రోడ్లు, మంచినీటి పైప్‌లైన్‌లను పూర్తిగా ధ్వంసంచేస్తున్నారని కాలనీవాసులు, మాజీకౌన్సిలర్ రాములునేత ఆందోళన వ్యక్తంచేస్తూ బుధవారం కాలనీవాసులతో కలిసి మున్సిపల్ అధికారులు వినతిపత్రం అందచేశారు. ధ్వంసంచేస్తున్న వ్యక్తులు ఇవి తమ భూములని బుకాయిస్తున్నారని, సదరు భూమి ఆ వ్యక్తులకు చెందినవి అయితే ప్రభుత్వం 2కోట్ల రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు (రోడ్లు, మురుగు కాల్వలు, మంచినీటి పైప్‌లైన్లు తదితర) ఎలా చేస్తారని ప్రశ్నించారు. సదరుకాలనీ డిటిసిపి లేఔట్ కాలనీ అని, 1990లో ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. 1990నుంచి గుర్తుకురాని భూమి ఇప్పుడు వారికెలా గుర్తుకు వచ్చిందని ప్రశ్నించారు. కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు జెసిబి ట్రాక్టర్ డీలర్‌తో బండ్రాళ్లు పాతుతున్నారని విస్మయం వ్యక్తంచేశారు. జెసిబి సహాయంతో లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్లను ధ్వంసంచేస్తూ ప్రజా ఆస్తికి నష్టం కల్గిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసంచేస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని రాములునేత డిమాండ్‌చేశారు.

## కార్తీకదీపోత్సవానికి మాధవానందస్వామీజీ రాక

**నారాయణఖేడ్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణం వెంకటాపూర్ చౌరస్తాలోగల శ్రీభక్తమార్కండేయ ఆలయంలో అక్టోబర్ 31వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న కార్తీకదీపోత్సవానికి రంగంపేట పీఠాధిపతి మాధవానందసరస్వతిస్వామిజీ రానున్నట్లు నారాయణఖేడ్ పట్టణ పురోహితులు బ్రహ్మశ్రీ గురురాజ్‌శర్మ తెలిపారు. ఈసందర్భంగా ఆలయకమిటీ బాధ్యులు బుధవారం పిట్లంలోని స్వామి ఆశ్రమంలో కలిసి ఆజ్ఞ తీసుకున్నారు. అనంతరం మాధవానంద సరస్వతి స్వామీజీ మాట్లాడుతూ కార్తీకమాసంలో శివారాధన చేయడంవల్ల భక్తులకు సర్వశుభాలు కలుగుతాయన్నారు. శ్రీభక్తమార్కండేయ ఆలయంలో నిర్వహించే దీపోత్సవ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని శ్రీభక్తమార్కండేయ చంద్రమౌళీశ్వర కృపాకటాక్షాలు పొందాలని గురురాజ్‌శర్మ కోరారు.

# పదేళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

**-మంత్రి మెప్పుకోసం అసంబద్ధ ఆరోపణలు చేస్తే ఊరుకోం**
**-మాజీ జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షులు పి.జైపాల్‌రెడ్డి**



ప్రాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**జోగిపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
దమ్ముంటే తమ పదేళ్ల హయాంలో చేసిన అభివృద్ధి, ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి ఏంటో తేల్చుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, దమ్ము, ధైర్యం ఉంటే జోగిపేటలో క్లాక్‌టవర్ వద్ద బహిరంగ చర్చకు రావాలని బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షులు పి. జైపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు పి. నారాయణ, డి.బి.నాగభూషణం, రేణుకాఎల్లమ్మ ఎత్తిపోతల పథకం మాజీ ఛైర్మన్ లింగాగౌడ్‌లు సవాలు విసిరారు. బుధవారం అందోలులోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆరుగ్యారంటీల పేరుతో కేవలం రెండు శాతం ఓట్ల తేడాతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీలేదన్నారు. కనీసం ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, మోరీలు కూడా శుభ్రం చేయలేని దీన పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉందని అపహాస్యం చేశారు. ఇకపోతే ప్రతి విషయంలో కాళేశ్వరం పేరెత్తుతున్నారని, అది లేకుండా కాంగ్రెస్‌కు రోజు గడవని పరిస్థితి ఉందని, కానీ కాళేశ్వరం వల్ల ఎన్నోలక్షల ఎకరాల్లో పసిడి పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. కాగా, అందోలులో వేయికోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారని, అయితే ప్రస్తుతం జరుగుతున్న రోడ్లన్నీ కూడా తమ హయాంలో మంజూరైనవేనని, అయితే వాటిని రివైజ్ చేసి, నిధులు పెంచి మళ్లీ మంజూరు చేసి కొబ్బరికాయలు కొట్టడం విడ్డూరంగా ఉందన్నారు. అజ్జమర్రి రోడ్డు గురించి గొప్పగా చెప్పుకుంటున్నారని, అది మంజూరై సంవత్సరం గడుస్తున్నా తట్టెడు మట్టికూడా తీసి ఎత్తిపోయలేదని విమర్శించారు. కేవలం మంత్రి దామోదర్ రాజనర్సింహ మెప్పుపొందేందుకు ఇలాంటి దిగజారుడు విమర్శలు చేస్తున్నారే తప్ప, వారి విమర్శల్లో ఏమాత్రం నిజాయితీ లేదని తెలిపారు. తాము ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి, అధికార పార్టీ చేసే తప్పులను తప్పకుండా ఎత్తిచూపుతామని, దానికి నోటికొచ్చినదల్లా వాగితే అందుకు తగ్గట్లుగానే తమవైపు నుంచి అదేరీతిలో సమాధానం ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చాపల వెంకటేశం, ముద్దాయిపేట విజయ్‌కుమార్, పైతర సాయికుమార్, యూత్‌నాయకులు ఇమ్రాన్, సాయికుమార్, జిన్నా విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు సమీక్షించిన కార్పొరేటర్


అధికారులతో సమీక్షిస్తున్న కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
భారతీనగర్ డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై బుధవారం కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి అధికారులతో డివిజన్ వార్డ్ కార్యాలయంలో సమీక్షించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ, పార్కులలో గ్రీన్‌వ్యర్థాలను క్రమంతప్పకుండా శుభ్రంచేయాలని, ప్రజలు తిరుగాడే ప్రదేశాల్లో చెత్త పాయింట్లు తొలగించాలని శానిటేషన్ అధికారులకు సూచించారు. మాక్ సొసైటీ కమ్యూనిటీ హాల్ పనులు వేగవంతం చేయాలని, ఎల్ఐజి మెయిన్ రోడ్డు, ఎంఐజి కమ్యూనిటీ హాల్ పనులపై పనులకై పంపిన ప్రతిపాదనల విషయమై ఇంజనీరింగ్‌శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెడికల్ ఆఫీసర్‌కి ఉపయోగంలో లేని మొబైల్ టాయిలెట్స్‌ను తొలగించమని, అవసరమైతే ఆ సొసైటీలు వాటిని నిర్వహించవచ్చని సూచించారు. ఇంజనీరింగ్‌శాఖను అవసరమైన చోట గుంతలుపూడ్చే పనులు తక్షణం చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఈఈ సురేష్, డిఈ దేవేందర్, ఎఈ ఫాజాన్, మెడికల్‌అధికారి విజయరామారావు, సానిటరీసూపర్‌వైజర్ కశవ్, సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-మండల విద్యాధికారి రాజశేఖర్ శెట్కార్**


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ రాజశేఖర్ శెట్కార్

**మనూర్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాధికారి రాజశేఖర్ శెట్కార్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని బెల్లాపూర్ గ్రామంలని పాఠశాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకై వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ రాజశేఖర్ శెట్కార్ పరిశీలించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనంలో రాజీ పడకూడదన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు నాణ్యమైన భోజనం అందించాలని మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరగాలని వివరించారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## సాకీచెరువు గండి పూడ్చివేత

**సిర్గాపూర్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన సిర్గాపూర్‌గ్రామ శివారులోని సాకీచెరువు అలుగుకు గండి పడటంతో చెరువులోని నీరు వృథాగా పారుతుండటంతో ఈవిషయాన్ని ఆయకట్టు రైతులు ఐబి అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఎఈ శ్రీవర్ధన్‌రెడ్డి తమసిబ్బంది(లష్కర్లు)చే చెరువుకుపడిన గండిని ఇసుక, మట్టిసంచులు వేసి పూడ్పించారు. గండి మూసుకుపోవడంతో రైతులు ఆనందం వ్యక్తంచేస్తూ అధికారి శ్రీవర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి...

**పెద్దశంకరంపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
పెద్దశంకరంపేట మండలంలోఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని అసిస్టెంట్ జిల్లా ఎలక్షన్ అథారిటీ అధికారి, ఎంపిడిఓ షాకీర్ అలీ, ఎలక్షన్ అధికారి విజయభాస్కర్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం వారు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 12 ఎంపిటిసి, 1 జడ్పిటిసి స్థానానికి ఎన్నికలు జరగనున్నట్లు, దీని కోసం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నుండి శనివారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఎంపిటిసిలకు 4 కౌంటర్లు, జడిటిసికి 1 కౌంటరు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, నామినేషన్లు వేసేవారితోపాటు ముగ్గురికిమాత్రమే లోనికి అనుమతి ఉంటుందని, ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

## అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి..

**-ఎంపిడివో షాకీర్ అలీ**


కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడివో

**పెద్దశంకరంపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఎంపిడిఓ షాకీర్ అలీ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్టీఐ (రైట్ టు ఇన్ఫర్‌మేషన్ యాక్టు)పై జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న 30 రోజులలోగా సమాచారం అందించాలని సూచించారు. ఉద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాలని, నిరక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ జాకీర్ హుస్సేన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలలు ధరించిన భక్తులు..

**వెల్దుర్తి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు భక్తులు బుధవారం అయ్యప్పమాల స్వీకరించారు. హైదరాబాద్ అల్వాల్ బొల్లారంలోని అయ్యప్ప దేవాలయంలో 19మంది భక్తులు అయ్యప్పమాలలు ధరించారు. మాలలు ధరించిన భక్తులు 41 రోజులపాటు మండలంలోని బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయం వద్ద దీక్ష చేపట్టనున్నారు. 41 రోజులపాటు కఠోరదీక్షలు ఉంటూ రోజు ప్రత్యేకపూజలు నిర్వహిస్తూ భజనలతో భక్తులు అయ్యప్ప నామస్మరణతో గడుపుతారు. స్థానిక గురుస్వామి మల్లేశం ఆధ్వర్యంలో అయ్యప్పమాల ధరించిన భక్తులు ప్రతిరోజు విశేష పూజలు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మల్లేష్, రవీందర్‌గౌడ్, లక్ష్మణ్, శ్రీనివాస్‌యాదవ్, సాయిబాబా, పరమేశ్వర్, నరేష్, రాజు, సాయిగౌడ్, సదాశివ్, భరత్, భాను, సుధాకర్, ప్రణయ్, అంకిత్‌తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి

**-ఎంపిడివో ఆఫీసు ముందు తాండవాసుల ఆవేదన**


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**కంగ్టి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
ఎంపిడిఓ ఆఫీసు ముందు తాండ వాసులు ఆవేదన వ్యక్తంచేసారు. మండలంలోని జిర్గితాండ పరధిలోని రాంసింగ్ తాండ వాసులు బుధవారం మండల ఆఫీస్ ముందు తమ ఆవేదన తెలిపారు. వారి గ్రామ పంచాయతీ జిర్గి తాండలో ఉందని, ఆవాసము రాంసింగ్ తాండకు సుమారు నాలుగు కిలోమీటర్లు దూరంలో ఉందని, ఇక్కడి ఓటరులకు అక్కడికి వెళ్లడం వల్ల ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వయస్సు పైబడిన వారికీ రావడం, పోవడం మరింత ఇబ్బందికరంగా ఉన్నదని, అలాగే వికలాంగులకు కూడా ఇబ్బందిగా ఉందని మాకు మా తాండకు సంబంధించిన వార్డు మా ప్రాంతంలోనే పెట్టాలని తెలిపారు. అదేవిధంగా ఈ వినతిపత్రాన్ని గతంలో కూడా ఎంపిడిఓ సత్తయ్య, డియల్‌పివో, ఆర్‌డివోలకు ఇచ్చామని భజన మండలి రాష్ట్ర అధ్యక్షులు సురేష్‌నాయక్ ఈ సందర్భంగా తెలిపారు.

## రామాయంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

**-అధ్యక్షునిగా మద్దెల సత్యనారాయణ**


నూతనంగా ఎన్నికైన ప్రెస్‌క్లబ్ కార్యవర్గం

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
రామాయంపేట ప్రెస్ క్లబ్ 2025-27 రెండు సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రామాయంపేట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా మద్దెల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా చిర్ర సత్యనారాయణ, కోశాధికారిగా కట్ట ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా రాగి లింగం, సహాయ కార్యదర్శులుగా రామారపు యాదగిరి, కుస్తి నారాయణ, ముఖ్య సలహాదారులుగా పాతూరి రమేష్ గౌడ్, ఉడెం దేవరాజు, మర్కు నగేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులకు అన్నివిధాలుగా తన వంతు ఎల్లప్పుడు సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధితో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా తన ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని అన్నారు.

## కష్టపడితేనే బంగారు భవిష్యత్తు...



విద్యార్థులను సన్మానిస్తున్న అధ్యాపక బృందం

**పెద్దశంకరంపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
విద్యార్థులు కష్టపడితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి అన్నారు. బుధవారం కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. విద్యార్థులు చదువును నిరక్ష ్యం చేయవద్దని ప్రిన్సిపాల్ సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. కార్యక్రమంలో లెక్చరర్లు అనంతరాజశర్మ, ప్రభాకర్, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్గం జన్వాడలో భవానీమాత పల్లకీసేవ


గౌడ్గం జన్వాడలో భవానీమాత పల్లకీసేవ దృశ్యం

**నాగల్‌గిద్ద, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని గౌడ్గం జన్వాడ గ్రామంలో బుధవారం భవానీమాత పల్లకీసేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నేత్రపర్వంగా జరుపుకున్నారు. అందంగా అలంకరించిన పల్లకీలో భవానీమాత చిత్రపటాన్ని ప్రతిష్ఠించుకుని గ్రామంలోని పురవీధుల గుండా భజనలు చేస్తూ, అమ్మవారి పాటలను ఆలపిస్తూ భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో గురునాథ్ కొట్టే, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి


గర్భిణులకు సీమంతం చేస్తున్న అధికారులు

**నారాయణఖేడ్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
బాలింతలు, గర్భిణులు పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని నారాయణఖేడ్ డిడబ్ల్యుఓ లలిత, సిడిపిఓ సుజాత అన్నారు. బుధవారం ఖేడ్‌లో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. మహిళలు బలంగా ఉన్నప్పుడే ఆరోగ్యమైన బిడ్డకు జన్మనివ్వచ్చని పేర్కొన్నారు. మహిళలకు పండ్లు వివిధరకాల కూరగాయలు అందించి సీమంతం చేశారు.

## రాయపోల్ జడ్పిటిసి బరిలో మౌనికరాజిరెడ్డి

**రాయపోల్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో రాయపోల్ మండలం నుండి జడ్పిటిసి బరిలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు రాజిరెడ్డి సతీమణి మౌనిక పోటీలో ఉండటానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మొదట ఉద్యమకారుడిగా 2001వ సంవత్సరం నుంచి అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి బిఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని రాజిరెడ్డి అన్నారు. 2004వ సంవత్సరంలో విద్యార్థి విభాగం నాయకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వివిధహోదాల్లో కొనసాగడం జరిగిందన్నారు. అదేవిధంగా 2019లో జరిగిన స్థానికసంస్థల ఎన్నికల్లో రాయపోల్ మండల కేంద్ర సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలుపొంది ప్రజలకు సేవలను అందించడం జరిగిందన్నారు. ఉద్యమ సమయంలో అనేకసార్లు కేసులు ఎదుర్కొని జైలుకు వెళ్లడం జరిగిందన్నారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్నానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అవకాశమిస్తే ప్రజలందరి సహకారంతో సేవ చేయడానికి ముందు ఉంటానని, భారీ మెజార్టీతో రాయపోల్ జడ్పిటిసిగా గెలుపొందుతానని వారు పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభం

**చిలిపిచెడ్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
వానాకాలం సీజన్ వరి కొనుగోలుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వరికోతలు ప్రారంభం కావడంతో జాగ్రతగా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు మండల ఐకెపి ఎపిఎం గౌరీశంకర్ పేర్కొన్నారు. బుధవారం చిలిపిచెడ్ మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 7 ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామ సంఘాల అధ్యక్షురాలిచే ప్రారంభించడం జరిగిందన్నారు.